విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
మంగళవారం 24 జూన్ 2025

# అనంతలో యువత పోరు

- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం
- చంద్రబాబు మోసాలపై యువకుల గర్జన
- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన నిరుద్యోగులు, యువత
- హామీల అమలు కోసం ఉద్యమిస్తామని ప్రకటన
- సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు







అనంతపురం, జూన్ 23 (అనంత ప్రభ)

చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.. ఉద్యోగం పోయింది'.., కల్లబొల్లి మాటలొద్దు..మాకు ఉద్యోగాలు కావాలి.., లోకేష్‌కు ఉద్యోగం వచ్చె..మా ఉద్యోగం పోయె.., 'రూ.3 వేల నిరుద్యోగ భృతి ఏదీ?'.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. యువత పోరుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఏడాది గడిచినా ఒక్క నిరుద్యోగికి కూడా రూ.3 వేల నిరుద్యోగ భృతి అందలేదన్నారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయి రూ.7200 కోట్లు అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు కాలర్ పట్టుకోవాలా? పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలా? లోకేష్ కాలర్ పట్టుకోవాలా? అని ప్రశ్నించారు. యువత పోరు నుంచి దృష్టి మరల్చేందుకే సింగయ్య మరణానికి సంబంధించి ఫేక్ వీడియోలను తెరపైకి తెచ్చారని విమర్శించారు. ఇటీవల మహానాడులో దివంగత ఎన్టీఆర్ ఏఐ వీడియోతో ఆయన చెప్పని విషయాలను కూడా చెప్పించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను చంద్రబాబు మోసం చేశారని కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. రెడ్ బుక్‌పై ఉన్న శ్రద్ధ హామీల అమలులో లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.



కాలర్ కాదు.. జుట్టు పట్టుకుంటాం

ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తన కాలర్ పట్టుకోవాలని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చెప్పారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఏడాది కాలంలో హామీలు అమలు చేయలేదని, కాలర్ కాదు.. జుట్టు పట్టుకునేందుకు అంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగం ఇవ్వకపోతే నెలకు రూ.3 నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. కానీ ఏడాది గడిచినా ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఏకంగా 1.25 లక్షలకు పైగా శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేయడం కోసం 2.50 లక్షల మంది వాలంటీర్లను సేవా దృక్పథంతో నియమించి నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం అందజేశామన్నారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే వాలంటీర్లను రోడ్డున పడేశారన్నారు. జగన్ హయాంలో ఏపీ బేవరేజెస్‌లో సేల్స్‌మన్, సూపర్‌వైజర్ పోస్టులు కల్పిస్తే ఈ ప్రభుత్వం వారిని తొలగించిందన్నారు. అదేవిధంగా ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి వేలాది కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. వైసీపీ హయాంలో అమ్మ ఒడి పథకం కింద ప్రతి తల్లికి రూ.13 వేలు అందించి.. రూ.2 వేలను స్కూళ్ల అభివృద్ధికి కేటాయించి పా-ఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. గత ఎన్నికల సమయంలో ఈ పథకంపై

7లో

## తెదేపా పార్టీ నాయకులకు తొత్తుగా ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలి

- ప్రజా ప్రతినిధులను గౌరవించాలన్న కనీస బాధ్యత కూడా లేదా
- అధికారులు పార్టీ నాయకుల లేక ప్రభుత్వ అధికారులా
- అధికారులు గర్వం,అహంకారాన్ని వీడి, ప్రజల కోసం పని చేయండి
- ప్రభుత్వ అధికారులు తీరు కండవా కప్పుకొని పని చేస్తున్నట్టు కనిపిస్తోంది
- ఎంపీపీ అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి ఎలా వెళ్తారు



ఆత్మకూరు, జూన్ 23 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని అధికార పార్టీ నాయకుల కు తొత్తుగా ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల వ్యవహార శైలిని మార్చుకోని చిత్తశుద్ధితో ప్రజలకు పని చేయాలని మండలం ఎంపీపీ సుబ్బర హేమలత అన్నారు. ప్రభుత్వ అధికారుల వ్యవహార ధోరణి చూస్తా ఉంటే కండువా కప్పుకుని పని చేస్తున్నట్టు కనిపిస్తోందని అధికారులు అహంకార ధోరణి వీడి ప్రజాప్రతినిధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గౌరవించాలన్న బాధ్యత మరిచి ప్రవర్తించడం సరికాదు అని ఎంపీపీ సూచించారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆత్మకూరు మండలంలో కొందరు అధికారులు బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని... ఎవరి స్థాయి ఏమిటో తెలియకపోతే తెలుసుకోవాలని ... తెలిసి కూడా అహంకార ధోరణితో అధికార పార్టీ నాయకుల దగ్గర ప్రశంసలు (మెహర్బానీ) పొందడానికి ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వక పోవడం సరికాదన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్యలు పరిష్కార దిశగా పని చేయాల్సింది పోయి ఉద్యోగం పక్కన పెట్టీ, అధికార పార్టీ నాయకులు చెప్పే పనులను చక్కదిద్దే వ్యవహారాల్లో నిమగ్నం కావడం సిగ్గు చేటన్నారు. అలా అధికార పార్టీ నాయకులు చెప్పే పనులు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసి పార్టీ నాయకుల ఇళ్ల వద్ద పని చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. కొందరు అధికారుల పని తీరు చూస్తా ఉంటే అభ్యంతరకరంగా ఉందని, పద్ధతి మార్చుకోవాలని. అధికార పార్టీ భజన పక్కనబెట్టి అధికారులు ప్రజలకు సేవ అందిస్తే బాగుంటుందని సూచించారు. మండల పరిషత్ ప్రజాప్రతినిదిగా ఉన్న కార్యాలయంలోకి తన అనుమతి లేకుండా ఎలా వెళ్తారని ప్రశ్నించారు ? ఒకవేళ వెళ్ళాల్సి వస్తే తనను సంప్రదించాలన్న విషయం తెలియదా ? అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల సూచనతో ప్రోటోకాల్ పాటించడం మా-నేశారని... పైకి ఒకలా మాట్లాడుతూ లోలోపల అధికార పార్టీ నేతలకు కార్యాలయాల్లో జరిగే ప్రతి విషయాన్ని చేరవేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, అధికారుల వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఇలాంటి వాటిని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు

## ఆలు పెరగని పోరాట యోధుడు కామ్రేడ్ రామిరెడ్డి మృతి



యాడికి, జూన్ 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కామ్రేడ్ రామిరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ఆయన స్వగృహానికి కె .రామకృష్ణ వెళ్లి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ రామిరెడ్డి సిపిఐ పార్టీకి ఆకర్షితులై 1976 వ సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి సిపిఐ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీ చేపట్టే ఉద్యమాలు పోరాటాల్లో రైతుల పక్షాన చురుగ్గా పాల్గొంటూ మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నిరంతరం పెద్దవడుగూరు మండలం నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాలు రైతుల పక్షపాతి సిపిఐ పార్టీలో ప్రజా సమస్యల పైన అనేక ఉద్యమాలు పోరాటాలు సమస్యల పరిష్కారం కోసం, కృషిచేసి మండలంలోని ప్రజల మన్నలను పొందారన్నారు, అదేవిధంగా 1995 వ సంవత్సరంలో పెద్దవడుగూరు సర్పంచ్ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించాడు. 1995 నుండి 2000 సంవత్సరం వరకు పెద్దవడుగూరు మండల సర్పంచ్ గా పని చేస్తూ గ్రామాభివృద్ధికి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తూ గ్రామపంచాయతీ ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. అనంతరం రామిరెడ్డి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, లింగన్న, రంగనాయకులు, హుస్సేన్ పీరా, రామయ్య , సుధాకర్ గౌడ్, ఓం నారాయణ శ్రీనివాసరెడ్డి, గొడ్డలి రాముడు ఉన్నారు

## విదేశంలో చిక్కుకున్న యువకుడిని సురక్షితంగా స్వదేశానికి రప్పించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, జూన్ 23 (అనంత ప్రభ)

ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లి తీవ్ర మానవతా సంక్షోభంలో చిక్కుకున్న ధర్మవరం యువకుడు సయ్యద్ ఫారూక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ ఉదంతం మంత్రి గారి మానవతా దృక్పథాన్ని, బాధితుల పట్ల ఆయన స్పందనను ప్రతిబింబిస్తోంది. పుట్టపర్తికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం కోసం నమ్మి సౌదీలోకి వెళ్లిన ఫారూక్ గారు, అక్కడ బలవంతపు గృహ పనులు చేయించడమేగాక, ఆహార, నివాసం లేకుండా, జీతాలు ఇవ్వకుండా నరకయాతన అనుభవించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తో వీడియో కాల్ చేసి తన బాధను వివరించారు. వెంటనే స్పందించిన హరీష్ బాబు, ఈ విషయం రాష్ట్ర మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రి, ఈ విషయాన్ని తక్షణమే కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి శ్రీ కీర్తివర్ధన్ సింగ్ గారికి అధికారిక లేఖ ద్వారా తెలియజేశా-రు. ఆ లేఖలో మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించారు:

1. ఫారూక్ ప్రాణభద్రతను కల్పించాలి,
2. అతని పాస్‌పోర్టును తిరిగి అందజేయాలి,
3. భారత రాయబార కార్యాలయం ద్వారా స్వదేశ రాకను వేగవంతం చేయాలి. ఈ చర్యల ఫలితంగా ఫారూక్ జూన్ 22న భారత్‌కు తిరిగిరాగా,



జూన్ 23న సోమవారం ధర్మవరం లోని మంత్రి కార్యాలయానికి వచ్చి కార్యాలయ సిబ్బందిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారితో టెలిఫోన్ ద్వారా ప్రత్యక్షంగా మాట్లాడిన ఫారూక్, మంత్రిగారి సహకారం లేకపోతే నేను ఇక్కడ జీవించి ఉండేవాడినే కాదు. నా జీవితాన్ని రక్షించిన ఆయన దేవుడిలాంటి వారు అని ఎమోషనల్‌గా తెలిపారు. ఈ ఉదంతం బీజేపీ నాయకులు ఎంతగా సామాన్యుల పట్ల కట్టుబాటుతో ఉన్నారో చాటిచెబుతుంది. విదేశాల్లో చిక్కుకుపోయిన ఓ యువకుడి క్షేమాన్ని సత్వర స్పందనతో సాధించడంలో, మంత్రి గారి తక్షణ చర్యలు, హరీష్ బాబు గారి చొరవ, ప్రభుత్వ స్థాయిలో జరిగిన సమన్వయం అన్నీ ప్రశంసనీయం. భారతీ-యుల భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ నిలబడి ఉంటుందన్నదానికి ఇది ఒక ప్రత్యక్ష సాక్ష్యం

## సుపరిపాలనలో తొలి అడుగు రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూన్ 23 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం కూటమి యమ్.యల్.ఏ.అమిలినేని సురేంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ కార్యక్రమాలు ఇక ముందు అందించే కార్యక్రమాల విధి విధానాలపై రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో సమీక్ష నిర్వహించారు.. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నాం, ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది అనే అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు.. అదే విధంగా రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు, నియోజకవర్గాల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర 2047 పై ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అందరికి దిశా నిర్దేశం చేశారు

AP 4PG 24 06 2025 TUESDAY qxp_Layout 1 23-06-2025 10:25 PM Page 2



## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



యాడికి, జూన్ 23 (అనంత ప్రభ)
జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పనిచేసి దేశంలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ మార్గం చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని యాడికి మండల బిజెపి కన్వీనర్ వద్ది రాజశేఖర్ అన్నారు. యాడికి మండల కేంద్రంలో వద్ది రాజశేఖర్ అధ్యక్షతన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి బిజెపి కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ వాద భావజాల రాజకీయ ఆధ్యుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని, ఆయన ఆలోచనలే భారతీయ జన సంఘ్ కి భారతీయ జనతా పార్టీకి ఆధారమైందన్నారు, ఈ కార్యక్రమంలో శివ, రాజు, మురళీకృష్ణ, రామ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూన్ 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో యాడికి మండలం వేములపాడులో నివాసం ఉంటున్న గడ్డం పక్కీరప్ప, భార్య ఆదేమ్మ వారి కుమారుడు గడ్డం గంగేశ్వర్ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా గంగేశ్వర్ కు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగేశ్వర్ స్నేహితులు నాగేశ్వర్, కుట్టి, కుల్లాయి, బబ్లు, గణేష్,కార్తీక్ పాల్గొన్నారు

## గ్రామ సర్వేయర్ల సమస్యలపై తహసిల్దార్ కు వినతి




యాడికి, జూన్ 23 (అనంత ప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన యాడికి మండలంలోని గ్రామ సర్వేయర్ల ఆధ్వర్యంలో సోమవారం యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలంలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలని మరియు అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలని కోరుతూ మా న్యాయపరమైన విన్నపాలు పరిష్కారం చూపే వరకు పెన్ డౌన్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తామని గ్రామ సర్వేయర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు భార్గవ్, మౌలాలి, మహబూబ్ బాషా, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ,కృష్ణారెడ్డి, దావూద్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

## యువత పోరు బాటకు సంఘీభావం తెలిపిన యాడికి మండల వైసీపీ నాయకులు



యాడికి, జూన్ 23 (అనంత ప్రభ )
సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన విద్యార్థులు యువత పోరుబాటలో అనంతపురం జిల్లా వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా యాడికి మండల వైసీపీ కన్వీనర్ సంజీవ రాయుడు, వైయస్సార్ పార్టీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి నాగేష్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలతో ఓట్లు వేయించుకున్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక వాటిని మర్చిపోయారని, యువత హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన సమయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, సత్య, ముత్యాల రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బుజ్జి, పెద్దపేట లక్ష్మీదేవి తదితర యాడికి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నవంబర్ 15 నుంచి సత్యసాయి శత జయంతి వేడుకలు



పుటపర్తి, జూన్ 23 (అనంతప్రభ)
ఏపీలో నవంబర్ 15 నుంచి 24 వరకు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ప్రశాంతి నిలయంలో నవంబర్ 23న సత్యసాయి బాబా పేరుతో పోస్టల్ స్టాంప్, రూ.100 నాణేన్ని విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సత్యసాయిబాబా సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్ తాజాగా ప్రకటించారు. ఈ వేడుకలో 185 దేశాల వారు పాల్గొంటారని చెప్పారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ తక్షణమే అందించండి. సిపిఐ ఎన్. రామకృష్ణ

- అన్నదాత సుఖీభవపై డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత
- తక్షణమే 20 వేల రూపాయలు, విత్తనాలు ఎరువులు అందించండి
- పంట రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్సు ను పెంచండి



ఆత్మకూరు, జూన్ 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల వ్యాప్తంగా రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వం తక్షణమే 20 వేల రూపాయలు ఇచ్చి 90 శాతం సబ్సిడీతో 5 ఎకరాలకు సరిపడా విత్తనాలు రైతులకు,కౌలురైతులకు అందించాలిని సిపిఐ నీళ్ల పాల రామకృష్ణ డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు విరి,విరిగా రుణాలు అందించి ఆదుకోవాలని రైతుసంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వము రైతులకు మరియు కౌలు రైతులకు 90% సబ్సిడీతో కల్తీలేని విత్తనాలు ఇవ్వాలి, కౌలుసాగుచేసే రైతులందరికీకౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, మరియు రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నందునస్కేలుఅప్ ఫైనాన్స్ ఏకరాకు 50,000రూ" ప్రకారంబుణము ఇవ్వాలి,బంగారుపంటఋణాలనువడ్డీమాత్రమేకట్టించుకో నిమాత్రమేబ్యాంకర్లు రెన్యూవల్ చేయాలి,
కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకమును వర్తింపచేయాలి, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2౦50% ప్రకారం పెంచాలి రైతులందరికీ పంటల భీమా ప్రీమియము అందించాలని, అన్నదాతలను ఆత్మహత్యలు నుండి కాపాడాలనిఅంధ్రప్రదేశ్ రైతులు కౌ లు రైతు సంఘము తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈకార్యక్రమములో రైతుసంఘము తొలిసే నాయక్, గోపాల్ నాయక్, హనుమన్న, కృష్ణమూర్తి, సిపిఐ నాయకులు తులసి నాయక్, లక్ష్మీదేవి, వెంకటేష్ , భాష ,తదితరులు పాల్గోనడమైనది.

## ధర్మవరం మార్కెట్ యార్డు బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం



ధర్మవరం, జూన్ 23 (అనంత ప్రభ)
భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీర్వాదం, మార్గదర్శకత మరియు బలమైన సహకారంతో ధర్మవరం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ తరఫున మార్కెట్ యార్డు చైర్మన్‌గా శ్రీమతి అరుణశ్రీ, తెలుగుదేశం పార్టీ తరఫున వైస్ చైర్మన్‌గా అయ్యప్ప మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా సాకే ఓబ్లేష్, కొంక నాగార్జున బాధ్యతలు చేపట్టారు. ఇతర నూతన పాలకవర్గ సభ్యులు కూడా ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శుభ ఘట్టంలో ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మరియు బీజేపీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ధర్మవరం మార్కెట్ యార్డు కొత్త పాలకవర్గం కృషితో రైతులకు నూతన ఆశలు, అభివృద్ధికి మద్దతు లభిస్తుందని, రాజకీయాలకంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇచ్చే బృందంగా ఇది నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ



ఆత్మకూరు, జూన్ 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల నందు సోమవారం రోజున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీదుగా ప్రభుత్వ అందిస్తున్న విద్యా మిత్రా కిట్లను విద్యార్థినీలకు మండల తెదేపా నాయకులు, మండల విద్యాధికారి, స్కూల్ చైర్మన్ చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్నటువంటి బ్యాగులు ,దుస్తులు, యొక్క నాణ్యతను తెదేపా నాయకులు ఎంఈఓ స్కూల్ చైర్మన్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం విద్యార్థినిలకు అందిస్తున్న విద్యామిత్ర కిట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ లీమా రోస్, మరియు పాఠశాల టీచర్స్, మండల విద్యాధికారి, తెదేపా మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంటరీ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ అశోక్ స్థానిక తెదేపా నాయకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కమ్మూరులో దళిత రైతుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



కూడేరు, జూన్ 23 (అనంతప్రభ)
కూడేరుమండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో నివాసం ఉన్న దళిత రైతుకు అర్హత మేరకు ప్రభుత్వ పట్టా మంజూరు చేసినది, వారి భూమి ప్రక్కనే ఉన్న రాళ్ళ గుట్టను దాదాపు 3 లక్షల రూపాయల వరకు జెసిపి తో రాళ్లగుట్ట తొలగించుకుని భూమిని సాగు చేస్తుండగా భూస్వాములైన బోయ నరసింహులు అనే అతను రాత్రికి రాత్రి జెసిబి లతో దౌర్జన్యంగా మా భూమిలో రాళ్లగుట్టలు తొలగిస్తుండగా అడ్డుపడిన దళిత రైతు కుంటప్ప గారి ఈశ్వరయ్య
దళిత రైతు భూమిని జెసిబి లతో దౌర్జన్యంగ చదును చేపిస్తుండడంతో అది తెలుసుకున్న దళిత రైతు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఎందుకు మాభూమిలో జెసిబి లతో పని చేస్తున్నారని వారిని నిలదీయగ బోయ నరసింహ లకు సంబంధించినవారు దౌర్జన్యంగ భూమిలోకి ప్రవేశించడమే కాకుండ ఆ దళిత రైతును కులం పేరుతో దూషించి నోటితో చెప్పరాని మాటలు నరసింహులు వర్గం దళితులను తిడుత విచక్షణ రహితంగ దాడి చేయడం జరిగిందని, వారిపై చట్టరీత్యా చర్య తీసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలనివారిపై భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండ పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని,తక్షణమే దళిత రైతుపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి హత్యాయత్నం కేసుతోపాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని అలాగే భూమిలోకి అక్రమంగ ప్రవేశించి చదును చేస్తున్న జెసిబిలను సీజ్ చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయలచెరువు నూతన కార్యవర్గము బాధ్యతల స్వీకరణ



యాడికి, జూన్ 23 (ఆనంత ప్రభ)
సేవా కార్యక్రమాల్లో ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ రాయలచెరువు నూతన కార్యవర్గం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. ఆహ్లాద వాతావరణంలో జరిగిన ప్రతిష్టాపన కార్యక్రమంలో లక్ష్మినారాయణ ప్రెసిడెంట్‌గా, ఏ. రామనాథ్ సెక్రటరీగా, అల్లాబకాష్ ట్రెజరర్‌గా ఎన్నుకోబడ్డారు. ఈ
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈ గోపాల కృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం. విరూపాక్ష రెడ్డి, పి.డి.జి. రమేష్ నాథ్ రెడ్డి, ప్రెసిడెంట్ సూర్యనారాయణ, జోన్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ రవి ప్రసాదు హాజరై నూతన కార్యవర్గాన్ని ఆశీర్వదించారు. సేవా సంకల్పంతో నూతన టీం అడుగులు వేసిన సందర్భంగా సభ్యులందరి నుంచి పూర్తి మద్దతు లభించింది లయన్స్ క్లబ్ కార్యకలాపాలు మరింత విస్తరించాలని గ్రామీణ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు సత్యనారాయణ, రంజిత్, జయరామిరెడ్డి, కులశేఖర్ నాయుడు,సూర్య నారాయణ, కాడే లక్ష్మి నారాయణ, నిరంజన్ బాబు, ప్రసాద్, అశోక్, మురళి, శేషు, మనోహర్, ఇస్మాయిల్, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కేశవ్, కత్తి రమేష్, రామకృష్ణ, శేఖర్, దివాకర్ రెడ్డి, తాడిపత్రి, గుత్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి



ఉరవకొండ, జూన్ 23 (అనంతప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరులో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆదర్శ పాఠశాలకు రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు గురవుతున్నారని సోమవారం గ్రీవెన్స్ లో మా లమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బాల రామాంజనేయులు తాసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు క్రీడా స్థలము ఏర్పాటు చేయాలన్నారు. 2013లో ప్రారంభమైన ఆదర్శ పాఠశాలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు, క్రీడ మైదానము, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## డాక్టర్ శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి




గుంతకల్ , జూన్ 23 (అనంతప్రభ)
భారతీయ జనతా పార్టీ గుంతకల్ ఓల్డ్ టౌన్ పట్టణం అధ్యక్షుడు వద్దే రమేష్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి (బలిదాన్ దివాస్) వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడ%శీ% జరిగినది..
ఈ కార్యక్రమంలో ఓల్డ్ టౌన్ పట్టణ అధ్యక్షులు వద్దే రమేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ సీనియర్ నాయకులు పసుపుల హరిహర నాథ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వర్ పట్టణ కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు పట్టణ ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ దుర్గం లో త్రాగునీటి సమస్యకోసం రోడ్డెక్కిన మహిళలు.......



కళ్యాణదుర్గం, జూన్ 23 (అనంతప్రభ)
గత వారం రోజుల నుంచి త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అటు అధికారులు కానీ పాలకులు కానీ పట్టించుకోకపోవడం లేదని మహిళలతోపాటు పురుషులు కూడా రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని వడ్డే కాలనీ హిందూపురం రోడ్డు కాలనీవాసులు మహిళలు తోపాటు పురుషులు ఖాళీ బిందెలు చేత పట్టుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మహిళలు తీవ్ర ఆగ్రహావేశాలతో చిందులు తొక్కుతూ వారం రోజుల నుంచి మా ప్రాంతంలో నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అల్లాడిపోతున్నామని ఎన్నికల అప్పుడు మాత్రం మా వెంట పడతారని ఇటువంటి క్లిష్ట సమయాల్లో అత్యవసర పరిస్థితుల్లో కూడా పట్టించుకోవాలి కదా అని నీటి కోసం నాన అగచాట్లు పడుతున్నామని ఆ ప్రాంత మహిళలు ఆక్రోసం వెళ్లగక్కారు గత చాలా రోజుల నుంచి మా పరిసర ప్రాంత కాలనీవాసులకు త్రాగునీరు లేక తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడినప్పటికీ ఎవరు కూడా స్పందించకపోవడం బాధాకరమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ పాలకులు కాని స్పందించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ




ఉరవకొండ, జూన్ 23 (అనంతప్రభ)
ఉరవకొండ పట్టణంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులపాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద యూనిఫార్మ్, షూస్-సాక్సు, బ్యాగులు, బెల్టు, టై, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ తో సహా ఉన్న విద్యా మిత్ర కిట్లను విద్యార్థిని విద్యార్థులకుసోమవారం పంపిణీ చేశారు .
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంకల్పంతో, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నుల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు.
కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్యం కేశవ , ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి , వార్డ్ సభ్యులు మీనగా రామాంజనేయులు , ఎస్సీ సెల్ నాయకులు వరప్రసాద్ , స్కూల్ చైర్మన్ హరి , వైస్ చైర్మన్ చాబాల చంద్రశేఖర్, స్టోర్ డీలర్ నరసింహులు, పాఠశాల ప్రిన్సిపల్ జయమ్మ, లైబ్రరీ కుల్లాయమ్మ , రమా , పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లపంపిణి చేస్తున్న దృశ్యం

AP 4PG 24 06 2025 TUESDAY qxp_Layout 1 23-06-2025 10:25 PM Page 3



# డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా ధర్మవరం బీజేపీ ఘన నివాళి

ధర్మవరం, జూన్ 23 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు, భారతరత్న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతిని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని మంత్రి గారి కార్యాలయంలో బీజేపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పాల్గొని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా సందిరెడ్డి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ – దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప త్యాగవీరుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు. ప్రత్యేకంగా కాశ్మీర్ సమస్యపై దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టే దిశగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. బీజేపీ కార్యకర్తలు, యువత ఆయన సిద్ధాంతాలను అనుసరించి దేశ అభివృద్ధిలో భాగసా-ౣములవ్వాలి, అని అన్నారు. అనంతరం ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ %-% ముఖర్జీ గారు రాజకీయంలో సేవా దృక్పథాన్ని ప్రతిష్టాపించిన మఎ-



ౕనుభావుడు. ఈ రోజు ఆయన స్మృతి వేళ, మనకు ఆయన ఆశయాలు జ్ఞాపకం చేయాల్సిన అవసరం ఉ ఒది. రాష్ట్రంలో కేంద్రం ద్వారా వచ్చిన ఆరోగ్య, అభివృద్ధి పథకాలు ఆయనే చూపిన మార్గంలో నడుస్తున్నాయన్నది గర్వకారణం, అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ, అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, సాకే ఓబులేష్, శ్యామ్ రావు, డోలా రాజారెడ్డి, జింక రామాంజనేయులు, నబి రసూల్, పోతుకుంట రాజు, శారదా, మహాలక్ష్మి, నాగరత్నమ్మ, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఉరవకొండ ఎమ్మార్వో ఆఫీస్ స్పందన ఆఫీస్ ముందు ధర్నా

ఉరవకొండ, జూన్ 23 (అనంతప్రభ)

ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సాకే.పురుషోత్తం మాట్లాడుతూ ఉ రవకొండ మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు జీవో నెంబర్ వన్ ఇంప్లిమెంట్ చేయకుండా విద్యార్థుల్ని విద్యార్థి తల్లిదండ్రులని మోసం చేస్తూ విచ్చలవిడిగా డొనేషన్ల పేరుతో వేలాది ఫీజులు వసూలు చేస్తున్నారు అదేవిధంగా విద్యార్థికి సంబంధించిన స్టేషనరీ మరియు నోట్ పుస్తకాలు స్కూల్ డ్రెస్ పేరు చెప్పి ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ తీసుకొని విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస-ౖన్నారు అదేవిధంగా అందరికీ సమాన విద్య అందించకుండా టెక్నో ఐటిఐ ఒలంపియాడ్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు గ్రౌండ్ సదుపాయం లైబ్రరీ సదుపాయం కనీస వసతులు



లేకపోయినా ఏ విధంగా పర్మిషన్ ఇస్తారని సందర్భంగా ఎమ్మార్వో సార్ ని ఎంఈఓ ఈశ్వరప్ప ని ప్రశ్నించడం జరిగింది విద్యా కు చట్టం ప్రకారం 50% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందే విధంగా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఉరవకొండ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇలాంటి పర్మిషన్స్ లేకున్నా బిల్డింగ్ మీద బిల్డింగ్ నిర్మిస్తూ విద్యార్థి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఇలాంటి స్కూలుపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా వివేకానంద స్కూల్ మహేశ్వరి స్కూల్ జ్యోతి స్కూల్ కు ఎంఈఓ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో నోటీస్ ఇవ్వడం జరిగింది విద్యార్థులతో చెలగాటమాడుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుబాబు అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ జి వి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు సాకే మహేంద్ర రాము ఎమ్మార్పీఎస్ మధు రామాంజనేయులు

# ఏపీ కౌలు రైతుల సమస్యలు పరిష్కరించండి

ఉరవకొండ, జూన్ 23 (అనంతప్రభ)

వజ్రకరూరు మండలం కడమ లకుంట గ్రామ పొలం సర్వే నంబర్ 110 లో 25. 55 ఎకరాలు సుబ్రమణ్య స్వామి దేవాలయం భూమిని గత 50 సంవత్సరాల నుండి గుత్త చెల్లించి పంట సాగు చేసు కుంటున్నాము ఈ భూములకు ఖాతా నంబర్ ఇచ్చి ఆదుకోవాలని సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కడవలకుంట గ్రామ సర్వే నంబర్ 110 లో 25,55 ఎకరాల్లో 14 మంది కౌలు రైతులు సాగు చేయుచున్నాము గతం నుండి సిసిఆర్సి కార్డు ఇవ్వబడినది సిసిఆర్సి కార్డులో సర్వే నంబర్ 110 ఉన్నది ఖాతా నెంబర్ జీరో గా ఉంది ఈ క్రాప్ నమోదు చేయడానికి ఖాతా నంబర్ అవసరమని అగ్రికల్చర్ ఆఫీసర్ చెప్పడం జరిగిందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేయకుండా రైతు భరోసా పంట నష్టపరిహారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా జరుగుతున్నది కావున మాకు సిసిఆర్సి కార్డు అప్లై



అయిన ప్రతి కౌలు రైతుకుఇన్పుట్ సబ్సిడీ అన్నదాత సుఖీభవ ఇన్సూరెన్స్ బ్యాంక్ రుణాలు ఇవ్వాలని తాసిల్దార్ కోరడమైనది .ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ రంగారెడ్డి ,ఎం బాలరంగయ్య, ఉరవకొండ నియోజకవర్గం కౌలు రైతు సంఘం కార్యదర్శి వెంకటేశులు, కౌలు రైతు సంఘం మండల నాయకులు సుంకన్న ,సురేంద్ర ,నాగప్ప, రాందాస్ ,ఎర్రి స్వామి , రామాంజనమ్మ కదిరమ్మ పార్వతి, లలితమ్మ ,సుంకమ్మ, వసంతమ్మ, సుంకన్న, బ్రహ్మయ్య ,సురేష్ కౌలు రైతులుతదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమం

అనంతపురం, జూన్ 23 (అనంత ప్రభ)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని



తెలియపరిచారు,

ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, ఇతర అధికారులు డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,గంగాధర్ పి యం ఓ నాగన్న ,విజయభాస్కర్ రెడ్డి , పవన్ , సురేష్ , శ్రీనివాసులు ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి తదితరులు పాల్గొన్నారు

# మీసేవ ముసుగులో నకిలీ ఈ స్టాంపులు తయారీ



అనంతపురం, జూన్ 23 (అనంతప్రభ)

- మీసేవ ముసుగులో నకిలీ ఈ స్టాంపులు తయారీ
- భారీగా బయటపడ్డ నకిలీ ఈ స్టాంపుల కుంభకోణం.
- కళ్యాణదుర్గం మీసేవ నిర్వాహకుడు బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు అరెస్ట్
- మీసేవబాబు ( బోయ ఎర్రప్ప) ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నకిలీ స్టాంపులు , చలానాలు తయారు చేస్తున్న మీసేవ బాబు
- కోట్లా రూపాయల విలువైన నకిలీ స్టాంపులు, చలానాలు సరఫరా చేసినట్లు ఆరోపణలు
- కళ్యాణదుర్గం మీసేవ బాబు ను రహస్యం గా విచారిస్తున్న పోలీసులు
- కళ్యాణదుర్గం లో స్కాం పై సర్వత్రా చర్చ
- కళ్యాణదుర్గంలో ఇంకా ఎవరెవరికి దొంగ ఈ స్టాంపులు ఇచ్చాడో అంటూ...ఉత్కంఠ

# అనంతలో యువత పోరు

ఐదవ పేజి తరువాయి

కూడా విమర్శలు చేశారని, రూ.2 వేలు జగన్ జేబులోకి వెళ్తోంది అంటూ విమర్శించారన్నారు. తాము అధికారంలోకి వస్తే కోతలు, నిబంధనలు లేకుండా తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు రూ.13 వేలే ఇస్తున్నారని, మిగిలిన రూ.2 వేలు మీ నాయన జేబులోకి వెళ్తోందా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. కొందరు పోలీసులు తెలుగుదేశం పార్టీ నేతలు చెప్పినట్లు వింటూ చట్టాన్ని చుట్టంగా మారుస్తున్నారని అన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ప్రైవేట్ కేసులకూ వెనుకాడమని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్సీపీ యువజన విభాగం పోరాటం చేస్తుందని తెలిపారు.

**హామీల అమలుకు వైసీపీ పోరాటం**

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే వరకు వైసీపీ పోరాటం చేస్తుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్మోహన్రెడ్డి తెలిపారు. "కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా హామీలు నెరవేర్చలేదు. యువతకు ఉద్యోగాల కల్పన లేదు. నిరుద్యోగ భృతి లేదు. ఫీజురీయింబర్స్మెంట్ నిధులు విడుదలలో మోసం చేస్తోంది. గతంలో జగన్ పాలనలో క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది మంది ఉద్యోగాలు తొలగించారు. కూటమి పాలనలో లోకేష్, పవన్ కళ్యాణ్కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు" అని మండిపడ్డారు.

**యువగళం హామీలు అమలు చేయాలి**

యువగళం సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు భృతి ఇస్తామని కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో లోకేష్, పవన్కళ్యాణ్లకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

**యువతను నట్టేట ముంచారు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచారని వైసీపీ యువజన విభాగం గుంతకల్లు, రాయదుర్గం నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్, రవీంద్రారెడ్డి అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వస్తే వర్క్ ఫ్రం హెూం అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టారని, ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. యువతను వైసీపీ యువజన విభాగం అండగా ఉంటుందని తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టరేట్లో డీఆర్వో మలోలను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో య-ౕవజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, గోచర్ల ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్రెడ్డి, సురేష్, సభ్యులు కుళ్లాయప్ప, సోహెల్, సాయికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం నాయకులు మణికంఠ రాయల్, బాబు, మైను, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌస్బేగ్, అధికార ప్రతినిధి చింతకుంట మధు, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సైఫుల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, వక్ఫ్బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ఘర్ రిజ్వాన్, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, కార్పొరేటర్లు చంద్రమోహన్రెడ్డి, సంపంగి రామాంజినేయులు, చంద్రలేఖ, రాజేశ్వరి, కమల్భూషణ్, అనిల్కుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది. కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

◉ ఖస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖస్ షర్బత్ తాగాల్సిందే.

◉ శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.

◉ కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

◉ బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టో వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## అనంత ప్రభ సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com